

బుధవారం కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో ఎపి మంత్రి రోజా

# 'నటశేఖర' కృష్ణకు కన్నీటి వీడ్కోలు

>> కృష్ణ పార్థీవ దేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జూబ్లీహిల్స్‌లోని పద్మాలయా స్టూడియోలో ఉంచారు. దీంతో తెలుగురాష్ట్రాల నుంచి అభిమానులు పెద్దఎత్తున తరలిరావడంలో స్టూడియో పరిసరప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఉదయంనుంచి మధ్యాహ్నం వరకు అభిమానులు నివాళ్లు అర్పించేందుకు అవకాశం కల్పించారు. అలాగే కృష్ణ స్వగ్రామం బుర్రిపాలెం నుంచికూడా పెద్దఎత్తున గ్రామస్తులు,అభిమానులు తరలివచ్చి కన్నీటివీడ్కోలు పలికారు.కృష్ణ ఫోటోలతో కూడిన జెండాలు, ప్లకార్డులుతో అభిమానులు సూపర్‌స్టార్ కృష్ణ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు.

**అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర..**

పద్మాలయా స్టూడియో నుంచి మహాప్రస్థానానికి అంతిమయాత్ర మధ్యాహ్నం 2.30గంటలకు ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం అంతిమయాత్రకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో కృష్ణ పార్థివదేహాన్ని ఉంచారు. అంతియ యాత్ర ప్రారంభానికి ముందు స్టూడియో వద్ద పోలీసులు గౌరవవందనం సమర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి అశేష అభిమానుల మధ్య అంతిమయాత్ర ప్రారంభం కాగా ..కుటుంబసభ్యులు ప్రత్యేక వాహనంలో మహాప్రస్థానంకు చేరుకున్నారు. కుటుంబసభ్యులు, సినీ ప్రముఖుల మధ్య ప్రభుత్వం అదికారిక లాంచనాలతో కృష్ణ అంత్యక్రియలు నిర్వహించింది.మహాప్రస్థానంలో మాదాపూర్ డిసిపి శిల్పవల్లి ఆధ్వర్యంలో పోలీసులు గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. బావ ఎంపి గల్లాజయదేవ్ ఆయన వెంటరాగా.. మహేష్‌బాబు తన తండ్రి కృష్ణ చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

# క్యాసినో కేసులో 'పెద్దలు'!

>> ప్రముఖులు ఎంత మంది క్యాసినోలలో పాల్గొన్నారనే అంశంపై సాగింది. క్యాసినోలకు వచ్చిన వారు ఎంత మొత్తంలో డబ్బులు పందెం కాసేవారు...? వీరంతా డబ్బులు ఎలా చెల్లింపులు చేసేవారు...? ఈ సందర్భంగా నగదు చెల్లింపులో హవాలా ఏజెంట్ల పాత్ర ఏమిటీ...? అనే విషయాలపై ఈడీ ప్రశ్నలు సంధించింది. శ్రీల ంక, థాయ్‌లాండ్, నేపాల్, ఇండోనేషియాలలో క్యాసినోల నిర్వాహకులు ఎవరు...? ఇందులో తెలుగు రాష్ట్రాల ప్రముఖులకు ఏమైనా సంబంధం వుందా...? వుంటే..? ఎలాంటిది...? అనే వివరాలను కూడా ఈడీ అధికారులు ప్రవీణ్, మాధవరెడ్డి సహా మిగతా ముగ్గురి నుంచి ప్రశ్నించి కీలక సమాచారం రాబట్టిన ట్లు వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో క్యాసినోలకు వచ్చిన వారిని ఆయా దేశాలకు తరలించేందుకు ఎన్ని ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు. వాడారు..? వాటికి జరి గి న చెల్లింపులు ఎంత...? ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి నుంచి నేపాల్‌కు రోడ్డు మార్గాన క్యాసినోలకు హాజరైన వారిని తరలించేందుకు వాడిన వా హనాలు ఎన్ని...? వీటికి జరిగిన చెల్లింపులు ఎంత...? అనే వివరాలను కూడా ఈడీ సేకరించిందని వార్తలు వచ్చాయి. కాగా క్యాసినోలకు హాజరైన వారి నుంచి సేకరి ంచిన డబ్బుల్లో ఏజెంట్లుగా వున్న ప్రవీణ్, మాధవరెడ్డి సహా ఇతరులకు కమీషన్ల రూపంలో అందిన మొత్తం ఎంత....? దీంతో పాటు క్యాసినో నిర్వాహకులు అందించి న నజరానాలు ఎంత...? అనే వివరాలను కూడా ఈడీ రాబట్టినట్లు తెలిసింది. ఇదే సమయంలో క్యాసినోలలో ఆడి పాడేందుకు వచ్చిన తెలుగు, హిందీ సిని తారలకు ఎంత నగదు చెల్లించారు... ? వారిని అక్కడికి ఎలా తీసుకువెళ్లారు...? ఎలా తిరిగి భారత్‌కు తీసుకువచ్చారు...? అనే దానిపైనా ఈడీ వివరాలు సేకరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విచారణ సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డిలతో పాటు మిగతా ముగ్గురు తమ బ్యాంకు స్టేట్‌మెంట్స్‌ను ఈడీ అధికారులకు అందజేశారు. దీంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల దా ్వరా జరిగిన లావాదేవీలను కూడా అందించారు. అప్పట్లో ఈడీ విచారణలో భాగంగా చీకోటి ప్రవీణ్ శ్రీశైలంకు దారితీసే నల్లమల అటవీ ప్రాంతంలో గల మైసిగండి వద్ద అనధికారికంగా నిర్వహిస్తున్న చిన్నపాటి జంతువుల పెంపకం కేంద్రం వెలుగు చూసింది. ఇందులో వున్న జంతువులను పెంచుకునేందుకు తాను అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నట్లు ప్రవీణ్ తెలిపాడు. ఈ జంతువుల పెంపకం కేంద్రాన్ని అటవీ శాఖ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటామ ని చెప్పినా ఆ తరువాత వారు ఏం చేసిందనేది తెలియరాలేదు. కాగా అప్పటి విచారణలో వెలుగు చూసిన వివరాల ఆధారంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు రా జకీయ నాయకులను, వా రి బంధువులను ఈడీ విచారించనుందని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కొందరికి ఈడీ తాఖీదులు పంపిందనే వార్తలు వచ్చాయి. అయితే వీటిని ఈడీ అధికారులు కానీ రాజకీయ నేతలు కానీ ధృవీకరించలేదు. అయితే దాదాపు నాలుగు నెలల తరువాత ఈడీ అధికారులు ఆకస్మికంగా చీకోటి ప్రవీణ్ క్యాసి నో వ్యవహారంపై మళ్లీ వి చారణ చేబట్టడం రాష్ట్రంలో రాజకీయంగా కలకలం రేపింది. తలసాని సోదారులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్‌లను ఈడీ అధికారు లు ఫెమా చట్టం తాలూకు నిబంధనలు, మనీ ల్యాండరింగ్ చట్టంలో భాగంగా విచారించినట్లు తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటితో కలిసి పలు విదేశాలకు క్యాసినో లకు వెళ్లినట్లు ఈడీ గుర్తించి దీని ఆధారంగానే వీరిని విచారించినట్లుగా తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటి అనుచరులుగా వున్న ట్రావెల్ ఏజెంట్లు విదేశాలకు బుక్ చే సిన ఫ్లైట్ టికెట్లలో కొన్ని మహేష్ యాదవ్, ధర్మేంద యాదవ్‌ల పేర్లు వున్నట్లు ఈడీ గుర్తించినట్లు తెలిసింది. విదేశాల్లో క్యాసినోలకు హాజరైన తీరు, ఈ సందర్భంగా జరిగిన ఆర్థిక లావాదేవీల గు రించి వీరిద్దరిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. విదేశాలలో క్యాసినోలలో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో ఇ క్కడి నుంచి తీసుకువెళ్లిన నగదు విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించారా...? లేదా...? అనే అంశంపైనా ఈడీ అధికారులు తలసాని సోదరులను ప్రశ్నించినట్లు సమాచారం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు వీరిద్దరిని ఈడీ విచారించడం సంచలనం రేపింది. కాగా వీరిని మ రోసారి విచారణకు పిలిచే అవకాశాలున్నాయని తెలిసింది.

**ఎంఎల్‌సి రమణ, మెదక్ డిసిసిబి ఛైర్మన్‌లకు తాఖీదులు**

ఇదిలావుండగా ఇదే కేసులో ఈడీ అధికారులు తాజాగా టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణ, మెదక్ డిసిసిబి ఛైర్మన్ దేవేందర్ రెడ్డిలకు తాఖీదులు ఇచ్చారు. వీరిద్దరు కూడా చీకోటి ప్రవీణ్ అతని అనుచరులతో కలిసి నేపాల్‌తో పాటు పలు విదేశాలకు వెళ్లి క్యాసినోలకు హాజరైనట్లు ఈడీ గుర్తించిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే వీరికి తాఖీ దులు జారీ చేసిందని సమాచారం. వీరితో పాటు రాయలసీమకు చెందిన మరో ప్రజాప్రతినిధికి కూడా ఈడీ తాఖీదులు జారీ చేసిందని తెలుస్తోంది. రెండు మూడు రో జుల్లో ఆయనను కూడా ఈడీ విచారించే వీలుందని తెలుస్తోంది.

**వారం - వర్జ్యం**

17-11-2022 గురువారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
నవమి తె.05-23; మఖ సా.06-22
శేష వర్జ్యం ఉ.07-00
తిరిగి వర్జ్యం రా.02-58 ల 04-41
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

**వార్తాఫలం**

**మేషం:** కుటుంబ బాధ్యతలు అధికం. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దేశాంతర ప్రయాణ సూచన.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**కన్య:** అనుకోని ధన లాభ సూచన. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. వృత్తి వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా ఆర్థిక చేయూతనిస్తారు. వాహన యోగం.

**మకరం:** వృధా కాలక్షేపం చేస్తారు. చోర భయం పొంచి వుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** స్థిరాస్థి కలిసొస్తుంది. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్**

## పేలిన మిస్సైల్, ఇద్దరు మృతి

**పోలాండ్, నవంబరు 16:** ఉక్రెయిన్‌లో దాడులతో ప్రపంచదేశాలను రష్యా ఆందోళనకు గురిచేసిన విషయం విదితమే. ఈ క్రమలో తాజాగా ఉక్రెయిన్ సరిహద్దు దేశం పోలాండ్ సరిహద్దులోకి ఓ మిస్సైల్‌ను ప్రయోగం జరగడం కలకలం సృష్టించింది. కాగా ఈ మిస్సైల్ రష్యాకు చెందినట్లుగా అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. ఇక ఈ దాడిలో ఇద్దరుమరణించారు. మరోవైపు ఇండోనేషియా బాలిలో జీ-20 సమావేశాలు జరుగుతున్న సమయంలో పోలాండ్‌లో ఇలాజరగడం మరింత టెన్షన్‌కు గురిచేస్తోంది. ఈదాడి నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జి20, నాటో దేశాల నేతలతో అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు.

# విమానాల్లో వందల కోట్లు!

>> నగదు ఎలా చేతులుమారాయనే విషయమై ఆరా తీసిన ఈడీ అధికారులు దీనిపై లోతుగా శోధించగా కనికా టేక్రీవాల్ నడుపు తున్న జెట్ సెట్‌గో అనే విమానయాన సంస్థ ద్వారా ఈ వ్యవహారం సాగిందని తేలినట్లు సమచారం. ఈ కేసులో శరత్‌చంద్రా రెడ్డి పాత్రను నిగ్గుతేల్చిన ఈడీ అధికా రులు ఆయన్ను విచారించిన మీదట జెట్ సెట్‌గో అనే విమానయాన సంస్థ పాత్ర రట్టయ్యిందని తెలుస్తోంది. జెట్ సెట్ గో విమానయాన సంస్థ కు కనికా టేక్రీవాల్ చీ ఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సంస్థ ఎప్పుడు ఏర్పాటయ్యింది...? ఎప్పటి నుంచి సర్వీసులు మొదలు పెట్టింది..? ఇప్పటి వరకు ఏ ఏ ప్రాంతాల లో సర్వీసులను నిర్వహించింది...? ఎన్ని సర్వీసులు నిర్వహించింది? ఈ సందర్భంగా వీటిలో ప్రయాణాలు సాగించినవారు ఎంత మంది? ఇందులో ఎవరైనాప్రముఖులు వున్నారా...? రాజకీయ ప్రముఖులు వున్నారా...? వుంటే వారు ఎందుకు ఈ సంస్థ సేవలు వాడుకున్నారు...? వాడుకునే సమయంలో ఎంత వ్యవధిలో విమాన సర్వీసులకు బుక్ చేసుకున్నారు...? అనే వివరాలు తమకు పూర్తిగా కావాలని ఈడీ డిప్యూటీ డైరక్టర్ రాబిన్ గుప్తా తన లేఖలో కేంద్ర పౌర విమానయాన సంస్థ ను కోరారు. పిఎంఎల్ఎ చట్టం ప్రకారం జరుగుతున్న విచారణలో భాగంగా తమకు ఈ వివరాలు అవసరం వుందని, వీటిని వెంట నే తమకు సమర్పించాలని ఆయన కోరారు. ఈ కేసులో ఇప్పటికే శరత్ చంద్రా రెడ్డి అరెస్టవడం తెలిసిందే. తాజా పరిణామాలతో ఆయన సతీమణి జెట్ సెట్ గో విమానయాన సంస్థ సీఈఓ కనికా టేక్రీవాల్ కూడా అరెస్టయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈడీ జాయింట్ డైరక్టర్ కేంద్ర పౌర విమానాయాన సంస్థకు పంపిన లేఖ ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఇంతకు ముందు ఏ ప్రైవేటు విమానా యాన సంస్థ కార్యకలాపాలపైనా ఈడీ ఇలాంటి లేఖలు రాసిన ఉదంతాలు లేవు.

**తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతల అండదండలతోనే నగదు తరలింపు?**

ఇదిలావుండగా జెట్ సెట్ గో విమానయాన సంస్థకు చెందిన విమానాల ద్వారా తరలిన నగదు వెనుక తెలుగు రాష్ట్రాలకు చెందిన బడా రాజకీయ నేతల అండదండ లు వున్నట్లు ఈడీ గుర్తించినట్లు సమాచారం ఇందులో కొందరి పేర్లను ఈడీ ఇప్పటికే గుర్తించినట్లు తెలిసింది. కాగా నగదు తరలింపులో బేగంపేట్ విమానాశ్రయాన్నే వీరు ఎక్కువగా వాడినట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. హైదరాబాద్ నుంచి ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు నగదు తరలినట్లు ఈడీ గుర్తించిందని స మాచారం. దీంతో బేగంపేట్ విమానాశ్రయంలో ప్రైవేట్ విమాన సర్వీసులకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిసింది.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:16/11/22 | | ROSA DEER PEARL WEDNESDAY DrawDate on:16/11/22 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:161 | DAY - KUIL SERIES Dr No:161 | DAY - ROSA SERIES Dr No:161 | DAY - DEER SERIES Dr No:161 |
| 1st Prize Rs.100000/- 269481 | 1st Prize Rs.100000/- 458536 | 1st Prize Rs.100000/- 893405 | 1st Prize Rs.100000/- 169649 |
| 2nd Prize Rs.7000/- 55340 | 2nd Prize Rs.7000/- 21569 | 2nd Prize Rs.7000/- 29460 | 2nd Prize Rs.7000/- 36461 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03348 15824 15890 34060 44379 | 09567 24995 27010 40559 50707 | 06606 24214 37434 57484 58346 | 06124 07321 10786 11756 18634 |
| 52816 80371 88729 92313 98038 | 54143 66082 74203 83224 89731 | 67060 69126 85708 92015 99493 | 21810 35686 44696 50085 94211 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1629 2336 2840 3611 3961 4677 6674 | 0156 0820 3529 4219 5378 6264 7565 | 0446 0887 1146 1160 3021 7012 7460 | 2279 3538 3870 4082 5403 5770 6210 |
| 6896 8799 9956 | 7844 8812 9447 | 8329 9890 9926 | 7033 9437 9751 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0243 0515 1059 2088 2787 2809 3133 | 0638 2916 2929 3678 3798 3930 4880 | 0822 1473 3161 3665 4243 5050 8869 | 1000 3546 3919 3956 4181 6520 7373 |
| 4276 4283 9452 | 5516 7941 8094 | 9438 9506 9798 | 7436 8114 8769 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1815 3071 4574 6149 7056 8976 | 0018 1954 3737 5372 6804 8404 9612 | 0188 1993 3719 4973 6864 7891 9054 | 0302 1235 2401 3224 5162 6979 8901 |
| 0277 1887 3103 4636 6204 7139 9077 | 0223 2138 3791 5493 6885 8433 9665 | 0359 2026 3735 5216 6969 8028 9090 | 0347 1300 2425 3605 5222 7303 9158 |
| 0317 1960 3189 4679 6304 7389 9437 | 0274 2546 3883 5595 6985 8461 9690 | 0435 2204 3800 5438 6988 8038 9203 | 0402 1386 2469 3692 5283 7477 9250 |
| 0429 2061 3343 4717 6339 7495 9457 | 0319 2576 3952 5811 7236 8510 9705 | 0440 2401 3926 5618 7244 8062 9249 | 0423 1475 2685 3885 5315 7697 9285 |
| 0501 2240 3401 4775 6367 7736 9498 | 0415 2823 3997 5812 7275 8676 9722 | 0555 2462 3959 5706 7261 8238 9390 | 0454 1525 2699 3998 5467 7717 9376 |
| 0804 2256 3491 4827 6443 7772 9515 | 0717 2983 4127 5828 7471 8759 9723 | 0600 2618 4086 5730 7306 8269 9523 | 0554 1808 2731 4151 5484 7837 9390 |
| 0866 2302 3718 4833 6489 7931 9569 | 0725 3003 4268 5911 7481 8866 9766 | 0607 2624 4224 5834 7465 8578 9592 | 0563 1889 2732 4165 5498 7973 9602 |
| 1052 2372 3758 5014 6660 7977 9697 | 0822 3046 4300 5919 7497 8995 9942 | 0925 2775 4281 5883 7513 8637 9685 | 0616 1952 2765 4194 5728 7997 9669 |
| 1111 2376 3798 5039 6774 8237 9808 | 1081 3064 4354 6074 7537 9082 9986 | 0930 2801 4474 5929 7533 8753 9816 | 0617 2129 2772 4265 5800 8028 9678 |
| 1260 2468 3957 5377 6803 8452 9928 | 1182 3089 4420 6248 7632 9092 9989 | 1037 2951 4532 6126 7579 8814 9828 | 0624 2194 2834 4490 6260 8183 9956 |
| 1326 2510 4100 5630 6843 8538 | 1250 3428 4895 6476 7755 9368 | 1231 3037 4545 6195 7591 8863 | 0713 2239 2855 4556 6378 8264 |
| 1333 2730 4226 5778 6850 8685 | 1399 3454 4927 6554 7828 9455 | 1322 3283 4604 6203 7649 8942 | 0830 2260 2883 4640 6413 8277 |
| 1378 2783 4456 5919 6901 8771 | 1595 3556 5036 6626 7829 9462 | 1553 3437 4869 6292 7691 8945 | 0899 2330 2943 4720 6636 8415 |
| 1473 2838 4484 5920 6946 8826 | 1764 3583 5251 6700 8178 9532 | 1658 3485 4945 6421 7759 8959 | 0981 2370 2970 4747 6681 8424 |
| 1542 3046 4542 6077 6980 8933 | 1848 3672 5361 6714 8310 9536 | 1757 3710 4964 6840 7796 8988 | 1176 2393 3175 5104 6960 8712 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:16/11/22 | | NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:16/11/22 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:161 | DAY - VAIRAM SERIES Dr No:20 | DAY - NALLANERAM SERIES Dr No:161 | DAY - MANI SERIES Dr No:20 |
| 1st Prize Rs.100000/- 719238 | 1st Prize Rs.50000/- 534862 | 1st Prize Rs.50000/- 538992 | 1st Prize Rs.50000/- 924130 |
| 2nd Prize Rs.7000/- 30463 | 2nd Prize Rs.7000/- 44412 | 2nd Prize Rs.7000/- 17392 | 2nd Prize Rs.7000/- 31879 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06072 11336 19004 43498 48922 | 00714 05924 14019 39206 40127 | 08133 09278 10773 14789 18081 | 04966 20456 25822 42323 47569 |
| 66693 73640 91748 95589 97407 | 44660 48172 55349 72564 83690 | 46910 69327 71321 73355 75997 | 70067 71245 79288 80639 82138 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0363 4060 4062 4331 4531 4855 5353 | 0644 3673 4352 4462 6104 7127 7393 | 0885 1080 1189 1956 2566 3449 5471 | 1646 2397 2657 3324 4440 5455 5459 |
| 8139 8804 8923 | 8169 8883 9729 | 7292 8270 9694 | 8343 8418 9523 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0855 1488 2429 3124 5649 6026 6716 | 2162 3013 3968 4265 5061 6018 6860 | 0202 0258 0638 0880 2198 5162 7653 | 1980 3120 3752 4683 5772 6437 7278 |
| 6905 7215 8751 | 8419 9298 9664 | 8004 9024 9807 | 7922 7931 9540 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1392 2749 4311 6057 7563 9125 | 0030 1420 2625 4544 5703 7210 8467 | 0088 1181 2449 4294 6022 7844 9407 | 0055 1019 2527 4319 5427 7031 8697 |
| 0094 1571 2801 4486 6135 7708 9172 | 0307 1435 2711 4590 5706 7238 8555 | 0098 1267 2697 4386 6033 7910 9552 | 0223 1119 2662 4377 5503 7232 8744 |
| 0307 1708 2814 4540 6174 7737 9173 | 0477 1455 2773 4613 5823 7311 8575 | 0416 1293 2927 4516 6260 7915 9571 | 0290 1200 2667 4520 5649 7395 8781 |
| 0376 1718 2941 4903 6457 7772 9179 | 0552 1564 3097 4843 6065 7404 8652 | 0455 1308 2962 4579 6294 7922 9672 | 0328 1352 2815 4540 5676 7423 8951 |
| 0548 1775 3136 5034 6641 7803 9381 | 0642 1673 3355 5178 6276 7504 8932 | 0560 1371 3223 4652 6363 8129 9678 | 0334 1428 2818 4704 5782 7456 9255 |
| 0619 1799 3187 5195 6687 8238 9622 | 0729 1693 3403 5184 6302 7756 9195 | 0590 1479 3320 4759 6398 8171 9686 | 0342 1643 2946 4756 5943 7862 9411 |
| 0775 1821 3241 5284 6867 8244 9656 | 0837 1823 3525 5280 6614 7793 9668 | 0609 1631 3423 4816 6681 8552 9754 | 0377 1656 2967 4863 5946 7868 9451 |
| 0790 1912 3263 5291 7195 8443 9855 | 0957 1851 3687 5389 6656 7808 9686 | 0704 1694 3451 4969 6741 8564 9782 | 0544 2009 3155 4975 6011 7944 9543 |
| 0834 2263 3499 5364 7262 8453 9887 | 1010 2092 3813 5419 6720 7901 9793 | 0720 1725 3808 5381 6834 8654 9802 | 0565 2053 3294 5038 6037 8364 9622 |
| 0968 2339 3556 5476 7306 8473 9911 | 1125 2113 3850 5483 6730 7936 9945 | 0814 1785 3919 5453 6839 8790 9995 | 0582 2068 3334 5046 6196 8507 9828 |
| 1152 2557 3666 5503 7329 8534 | 1136 2212 3931 5508 6787 8064 | 0830 1970 3936 5486 6871 8827 | 0591 2088 3338 5145 6482 8538 |
| 1220 2676 3864 5517 7355 8670 | 1184 2312 3943 5533 6793 8204 | 0842 1994 4104 5642 6892 8847 | 0696 2256 3416 5177 6499 8556 |
| 1322 2682 3887 5539 7382 8780 | 1247 2325 4021 5603 6875 8272 | 0943 2038 4218 5666 7126 8917 | 0697 2267 3451 5198 6514 8574 |
| 1354 2702 3906 5583 7499 8910 | 1273 2414 4085 5630 6969 8289 | 0977 2143 4247 5764 7394 8975 | 0767 2317 4013 5218 6662 8626 |
| 1380 2744 3976 5623 7543 8952 | 1380 2580 4239 5631 7018 8450 | 1034 2209 4289 5781 7481 9279 | 0915 2354 4156 5382 6808 8629 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:16/11/22 | | SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:16/11/22 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:161 | DAY - VISHNU SERIES Dr No:161 | SWARNALAXMI SERIES Dr No:161 | DAY - LION SERIES Dr No:20 |
| 1st Prize Rs.50000/- 232453 | 1st Prize Rs.50000/- 134756 | 1st Prize Rs.50000/- 241602 | 1st Prize Rs.50000/- 638139 |
| 2nd Prize Rs.7000/- 44715 | 2nd Prize Rs.7000/- 54213 | 2nd Prize Rs.7000/- 74792 | 2nd Prize Rs.7000/- 51598 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11697 22341 30359 39100 53876 | 02172 20655 21947 29400 29545 | 17530 28772 39166 39795 41409 | 16531 27433 38203 38818 49103 |
| 61810 72800 88007 93527 93853 | 48974 77070 80879 96398 99082 | 52202 63216 74650 85815 96200 | 51257 62589 73533 84599 95301 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0156 1083 1478 1823 2140 2717 3092 | 0246 1516 1782 2237 2387 5338 8130 | 0858 1887 2798 4053 5780 5992 6977 | 0457 0783 0841 2250 4065 4331 6176 |
| 3521 3676 6457 | 9511 9898 9913 | 9194 9698 9707 | 6583 7323 9311 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0486 0871 1124 1357 1490 1717 2973 | 0386 1224 2099 3930 4085 4493 4818 | 1171 1304 4228 4842 5097 7754 8091 | 0514 0908 1249 1989 2588 3007 7120 |
| 4025 7555 9842 | 4960 6867 9940 | 9188 9600 9656 | 7453 7590 7667 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0152 2631 4376 5734 6993 8077 9375 | 0182 1793 3019 4628 6432 7814 9134 | 0039 0713 2191 3735 5302 7394 9125 | 0056 1162 2909 4227 5770 7407 8419 |
| 0686 2646 4576 5756 7018 8142 9394 | 0291 1799 3083 4644 6537 8011 9141 | 0044 0882 2221 3835 5369 7445 9264 | 0165 1564 3171 4304 6173 7436 8679 |
| 0792 2806 4585 5762 7025 8330 9439 | 0401 1854 3194 5015 6568 8222 9181 | 0050 1208 2494 3840 5388 7551 9334 | 0356 1615 3179 4366 6243 7614 8697 |
| 0851 3081 4769 5913 7224 8362 9636 | 0442 1862 3366 5139 6603 8236 9227 | 0135 1222 2827 3921 5811 7602 9405 | 0452 1673 3190 4535 6492 7778 8786 |
| 1046 3191 4873 6036 7311 8382 9645 | 0456 2011 3685 5187 6606 8242 9285 | 0136 1232 2871 3933 5849 7790 9411 | 0472 2027 3267 4609 6510 7781 8905 |
| 1138 3207 4951 6091 7322 8508 9684 | 0539 2212 3963 5194 6624 8581 9546 | 0227 1362 2928 4372 5886 7996 9479 | 0502 2294 3343 4657 6513 7785 8949 |
| 1207 3328 4964 6128 7395 8520 9702 | 0553 2411 4007 5254 6772 8628 9689 | 0262 1461 3008 4642 6043 8018 9758 | 0531 2336 3400 4812 6521 7896 9019 |
| 1570 3353 5076 6192 7613 8575 9795 | 0599 2506 4041 5446 6920 8678 9711 | 0280 1475 3014 4676 6551 8330 9805 | 0663 2337 3450 4937 6587 7951 9302 |
| 2258 3446 5090 6289 7831 8732 9851 | 0667 2638 4057 5450 7343 8694 9876 | 0349 1492 3024 4742 6599 8421 9988 | 0664 2383 3671 4976 6608 8008 9392 |
| 2299 3784 5304 6418 7841 8734 9944 | 0753 2781 4122 5457 7409 8822 9895 | 0383 1641 3037 4981 6967 8590 9993 | 0758 2428 3873 5028 6662 8042 9803 |
| 2390 3839 5473 6445 7852 8745 | 0778 2860 4129 5542 7541 8897 | 0388 1681 3164 5008 7015 8595 | 0814 2558 3944 5175 6778 8072 |
| 2565 3860 5643 6473 7873 8971 | 0968 2880 4209 5600 7593 8923 | 0417 1750 3330 5040 7116 8616 | 0867 2563 4066 5384 6922 8083 |
| 2569 3940 5649 6623 7877 9168 | 1138 2909 4377 5841 7694 8943 | 0515 1921 3492 5154 7143 8839 | 0960 2848 4109 5610 6927 8106 |
| 2603 4191 5669 6707 7910 9171 | 1554 2924 4400 5899 7763 8963 | 0565 2020 3568 5289 7248 8957 | 1113 2887 4127 5617 7097 8120 |
| 2606 4292 5728 6936 8010 9260 | 1655 2963 4405 5934 7804 9041 | 0626 2175 3619 5293 7341 9014 | 1147 2891 4206 5682 7402 8276 |

# బాలిలో మొక్కలు నాటిన జి 20 దేశాధినేతలు

**బాలి:** జి 20 సదస్సులో పాల్గొన్న ప్రపంచ దేశాల అధినేతలు బుధవారం సరదాగా ఇండోనేషియాలోని అతిపెద్ద మడ అడవుల ప్రాంతాన్ని సదర్శించారు. ఇండోనేషియాలోని బాలిలోని తమన్ హుటాన్ రయా ఎన్‌గురాహ్ రాయ్ అనే ప్రాంతంలో ఆ దేశ ప్రభుత్వం 1300 ఎకరాల్లో మడ అడవులను పెంచుతోంది. ఆ అడువులను సందర్శించిన జి 20 నేతలు అక్కడ ఒక్కొక్కరూ ఒక్కో మొక్కను నాటారు. మడ అడవులను సందర్శించినవారిలో ప్రధాని మోడి, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లతోపాటు పలు దేశాల అధినేతలున్నారు.



బాలిలో బుధవారం మొక్కలు నాటిన జో బైడెన్, మోడీ తదితరులు

# బిజెపిది ఒంటరి పోటీ

>> చేర్చుకుంటామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం కుటుంబ సభ్యులను వాడుకుటున్నారని ఆరోపించారు. ఫాంహౌస్ ఇష్యూతో సంబంధం ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు ఎంత భయపడుతున్నరో వాళ్ల ముఖాలు చూస్తేనే అర్థమవుతుందని అన్నారు. బుధవారం ఆయన వివిధ అంశాలపై మీడయాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా సిఎం కెసిఆర్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఒక్కో నియోజకవర్గంలో లక్ష ఓట్లు లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని వివరించారు. కెసిఆర్‌లో భయం మొదలైందని మంత్రులు,ఎమ్మెల్యేలు ఇప్పటికే గుర్తించారన్నారు. కెసిఆర్ ఏ యుద్ధం చేసినా తాము సిద్ధమని, కెసిఆర్ కంటే ముందే యుద్ధం ప్రారంభించామని తెలిపారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలతో పాటు బ్రోకర్ల కాల్ లిస్ట్ తీస్తే కెసిఆర్ ఆడిన నాటకం బయటపడ్డదని పేర్కొన్నారు. ఇన్ని రోజులు గడిచినా ఆ నలుగురిని ఎందుకు బయటకు రానిస్తలేదో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బిజెపి నేతలు టిఆర్ఎస్‌లో చేరుతారంటూ సిఎం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి ఓటు బ్యాంకు 12వేల నుంచి 86వేలకు పెరిగిందని, ఒక్కో నియోజకవర్గంలో లక్ష ఓట్లు... ఇదే మా లక్ష్యం' అని పేర్కొన్నారు. మునుగోడులో మంత్రులు,ఎమ్మెల్యేలందరూ రంగంలోకి దిగితేనే టిఆర్ఎస్‌కు కేవలం 10వేల ఓట్ల మెజారిటీ వచ్చిందని ఎద్దేవా చేశారు. బిజెపి బలోపేతం కాకుండా అడ్డుకోవాలి... టిఆర్ఎస్ గెలవాలని కెసిఆర్ చెబుతున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న వాళ్లను ఏ చెప్పుతో కొట్టాలి. అని పరుషంగా మాట్లాడారు. కెసిఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లనంటే.. వెళ్తారనే అర్థం, ఇజ్రాయెల్ టెక్నాలజీని తెలంగాణకు తీసుకువచ్చింది ఎవరు? ఆ టెక్నాలజీతోనే అందరి ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నడని ఆరోపించారు. ప్రధాని మోడీ పేరు చెబితే కెసిఆర్ మొహం చాటేస్తున్నారు, కెసిఆర్ తాను ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చాడో ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ పెట్టిన సమావేశం చూసి మంత్రులు, ఎమ్మెల్యేలు నవ్వుకుంటున్నారు. తెలంగాణలోనే టిఆర్ఎస్ కార్యకర్తలు లేరు. దేశం మొత్తం ఎలా పోటీ చేస్తారు? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని ప్రశ్నించే దమ్ము ఎమ్మెల్యేలకు లేదని, ఎక్కడ చూసినా టిఆర్ఎస్ నాయకుల కబ్జాలే,టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలుగా సంపాదించారని కెసిఆర్‌కు తెలుసు అని పేర్కొన్నారు. డెక్కన్ కిచెన్ సీసీ ఫుటేజ్ బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థను కెసిఆర్ దారుణంగా తయారు చేశారని ఆరోపించారు.

# సారథి భారత్

>> సమయంలో 'ఇది యుద్ధాల యుగం కాదని' పుతిన్‌కు మోడీ సూచించారు. యుద్ధాన్ని ముగించేందుకు తమవంతు కృషి చేస్తామని మోడీకి పుతిన్ హామీ ఇచ్చారు. మోడీ సూచనను ఆ సందర్భంగా పాశ్చాత్య మీడియా ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం. జి 20 సదస్సులో ప్రధాని తాజాగా చేసిన ప్రసంగంలోనూ.. ఉక్రెయిన్.. రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని సూచించారు. ప్రపంచశాంతికోసం అందరం కృషి చేద్దామని జి20 దేశాలఅధినేతలకు పిలుపునిచ్చారు. కాల్పుల విరమణ పాటించి దౌత్య మార్గంలో పరిష్కారాన్ని అన్వేషించాలని యుద్ధంలో ఉన్న ఆ రెండు దేశాలకూ సూచించారు. శాంతి కోసం అందరూ చొరవ చూపాలన్నారు. న్యూ వరల్డ్ ఆర్డర్‌ను సృష్టించే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. శాంతి, సామరస్యం, భద్రత కోసం సమిష్టిగా కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. యుద్ధ సమయంలో ఇంధన దిగుమతుల విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలు విధించొద్దని పాశ్చాత్య దేశాలకు సూచించారు. ఆంక్షలను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. వాతావ రణంలో మార్పులు, కొవిడ్ 19,ఉక్రెయిన్..రష్యా యుద్ధం వల్ల ప్రపంచం అతలాకు తలం అయిందన్నారు. ప్రపంచ సరఫరా గొలుసు దెబ్బతిన్నదని, దాంతో పలు దేశాలు ఇంధనం, నిత్యావసరాల విషయంలో ఇబ్బందులు పడ్డాయని గుర్తు చేశారు.

# పోలవరంపై ఉమ్మడి అధ్యయనం లేదు..

>> అన్నారు. అసలు ప్రాజెక్టుపై ఉమ్మడి అధ్యయనమేమీ ఉండబో దని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం తన అభిప్రాయాన్ని చెబితే దానిని పరిశీలిస్తామని మాత్రమే పీపీఏ చెప్పిందని శశిభూషణ్ కుమార్ తెలిపారు. అన్ని రాష్ట్రాలతో చర్చించి ఏకా భిప్రాయానికి రావాలని మాత్రమే పీపీఏ సూచిందన్నారు. ఈదిశగా ఇప్పటిదాకా రెండు సమావేశా లు జరిగినా ఇంకాఏకాభిప్రాయం రాలేదన్నారు. కేంద్రజలశక్తిశాఖ మంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఉంటుందని చెప్పారన్నారు. ఇక భూసేకరణపైనా సమావేశంలో చర్చ జరిగిందని ఆయన తెలిపారు. ప్రాజెక్టు రెండో దశలో మరో 30 నుంచి 40వేల ఎకరాలను సేకరించాల్సి ఉంటుందని శశిభూషణ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన సెడ్యూల్‌ను సిద్ధం చేసి భూసేకరణ చేపడతామన్నారు. ఈ భేటీలో పోలవరం పనుల లక్ష్యాలు,వనరులపైనే చర్చ జరిగిందన్నారు. అందులో భాగంగా వర్కింగ్ సీజన్‌లో పనులకు ప్రణాళిక వేసి వాటిని ఆమోదించామన్నారు. దిగువ కాపర్ డ్యాం పనులను జనవరి చివరికంతా పూర్తి చేస్తామని శశిభూషణ్ కుమార్ తెలిపారు. ప్రధాన డ్యాం పనుల ప్రారంభానికి డయాఫ్రమ్ వాల్‌ను పరీక్షిస్తామని ఆయన తెలిపారు. 2023 జూన్ నాటికి ప్రధాన డ్యామ్ పనులను గ్రౌండ్ లెవల్‌కు తీసుకువస్తామని చెప్పిన ఆయన... ప్రధాన డ్యాం గ్యాప్ పనులను 2023 డిసెంబర్‌కు పూర్తి చేస్తామని తెలిపారు. అయినా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అన్నింటినీ అధ్యయనం చేశాకే అనుమతులు ఇచ్చారని ఆయన తెలిపారు. పీపీఏ కార్యాలయాన్ని రాజమహేంద్రవరానికి తరలించాలని కోరుతున్నారని,నగరంలో ఈ కార్యలయానికి తగిన భవనాన్ని వెతుకుతున్నామని ఆయన తెలిపారు.

